పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA

మంగళవారం TUESDAY 15.4.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 290 || వెల (Price) రూ.6.50 | విదియ


మంగళవారం, సూర్యోదయం: 6-00, సూర్యాస్తమయం: 6-32. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం కృష్ణ పక్షం తిథి: విదియ ఉదయం 10-56 వరకు, తదుపరి తదియ. నక్షత్రం: విశాఖ రాత్రి 3-10 వరకు. వర్జ్యం: ఉదయం 6-29 నుంచి ఉదయం 8-17 వరకు. రాహుకాలం: పగలు 3-23 నుంచి సాయంత్రం 4-57 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-31 నుంచి పగలు 9-21 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-06 నుంచి రాత్రి 11-52 వరకు. అమృతకాలం: సాయంత్రం 5-17 నుంచి రాత్రి 7-05 వరకు.




# 'కంచ' రైతు వెత.. కంచికి చేరని కథ!

**444 ఎకరాలు తీసుకుని, పైసా పరిహారమివ్వని ప్రభుత్వం.. 20 ఏండ్లుగా ఎదురుచూస్తున్న 186 మంది రైతులు**

**ఎయిర్‌పోర్ట్ కోసం సేకరించి, ఇతర కంపెనీలకు సంతర్పణ!.. అక్కడా బిల్లీరావుకే కట్టబెట్టిన బాబు, రద్దు చేసిన వైఎస్**

**'ఐఎంజీ భారత' కేసు ఓడిపోవడంతో రేవంత్ సర్కార్ ఫెన్సింగ్.. తమ భూములు తిరిగివ్వాలంటూ రైతుల పోరుబాట**

- 1956లో మొత్తం 2,131 ఎకరాలను సేకరించిన అటవీశాఖ
- పశుగ్రాసం కోసం పశుసంవర్ధక శాఖకు భూముల బదలాయింపు
- ఏండ్ల తరబడి సాగు చేసుకొని జీవనోపాధి పొందిన రైతులు
- శంషాబాద్ విమానాశ్రయ ఏర్పాటుతో మొదలైన భూసేకరణ
- ఎయిర్‌పోర్ట్ పక్కన 450 ఎకరాలు బిల్లీరావుకు కట్టబెట్టిన బాబు
- పరిహారం ఎకరానికి 65 వేలు.. బిల్లీరావుకు ఇచ్చింది 25 వేలకే!
- బిల్లీ డీల్ రద్దు చేసి.. ఇందూటెక్, బ్రాహ్మణి టెక్‌లకు ఇచ్చిన వైఎస్
- 186 మంది రైతులకు నేటికీ పైసా పరిహారమైనా దక్కని వైనం
- నిరుడు ఐఎంజీ భారతపై కేసు గెలిచిన సర్కార్.. భూమి స్వాధీనం
- తమ భూములు తమకివ్వాలని కోరుతున్న మామిడిపల్లి రైతులు
- లీగల్ చిక్కులు వీడినందున న్యాయం చేయాలని వేడుకోలు

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి/ బడంగ్‌పేట, ఏప్రిల్ 14 (నమస్తే తెలంగాణ): 'కంచ గచ్చిబౌలి' కథ కంచికి చేరకముందే మరో కంచ భూముల కథ తెర మీదకొచ్చింది. కంచ గచ్చిబౌలి భూములు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు, పర్యావరణంతో ముడిపడి ఉన్నాయి. కానీ ఇక్కడి భూములు బీసీ రైతులు, ఆ కుటుంబాలకు దక్కాల్సిన పరిహారం, అంతకు మించి రెండు దశాబ్దాల న్యాయ పోరాటంతో ముడిపడి ఉన్నాయి. అవే.. 'కంచ మామిడిపల్లి' భూములు! దాదాపు ఐదు దశాబ్దాల చరిత్ర ఉన్న ఈ భూముల్లో భాగంగా ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం అగ్గువకే బిల్లీరావుకు కేటాయించిన భూములు కూడా ఉన్నాయి. హైకోర్టు గత ఏడాది ఈ భూములపై స్పష్టమైన తీర్పు ఇవ్వడంతో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వాటిని స్వాధీనం చేసుకొని ఫెన్సింగ్ వేసింది. ఈ నేపథ్యంలో రేపోమాపో ఈ భూములనూ సర్కారు అమ్మేందుకు › 8వ పేజీలో

**మా భూములు మాకే కావాలి**

మామిడిపల్లిలో ఉన్న సర్వే నంబర్ 99/1 లో ఉన్న 444.10 ఎకరాల భూమిని మామిడిపల్లి రైతులకు ఇవ్వాలి. తాతముత్తాతల నుంచి ఆ భూములను సాగు చేసుకొని జీవించినం. 186 మంది రైతులు హక్కుదారులుగా ఉన్నారు. ఏ రైతుకు ఎంత భూమి ఉన్నదో రెవెన్యూ అధికారులు గుర్తించిండ్రు. ఎయిర్‌పోర్ట్ కోసమని భూమి తీసుకుని ప్రభుత్వం తన దగ్గర ఎందుకు పెట్టుకోవాలి? కేసు చిక్కుముడి వీడింది కాబట్టి.. పైసా పరిహారం ఇవ్వనందుకు ఆ భూములను రైతులకే తిరిగివ్వాలి!

- దశరథ, మామిడిపల్లి రైతు



2014 రెవెన్యూ రికార్డుల ప్రకారం 99/1,2,3 సర్వే నంబరులోని 2,131 ఎకరాల పంపిణీ ఇలా..

| శంషాబాద్ విమానాశ్రయం | టీజీఐఐసీ | ఇందూటెక్, బ్రాహ్మణి ఇన్ఫోటెక్ | | మౌలిక వసతులు |
|---|---|---|---|---|
| 1,025.06 | 393.12 | 488 | (ఇందులో 250 ఎకరాలను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అటాచ్ చేసుకోగా.. మిగిలిన 238 ఎకరాలు టీజీఐఐసీ చేతిలో ఉన్నాయి) | 125 |
| | | | | వక్ఫ్ + దిల్ |
| | | | | 100 |

(2003లో అప్పటి సీఎం చంద్రబాబు టీజీఐఐసీ నుంచి 450 ఎకరాలను ఐఎంజీ భారతకు విక్రయించారు. కానీ, రెవెన్యూ రికార్డుల్లో మ్యుటేషన్ జరగలేదు. వైఎస్ ప్రభుత్వం ఆ ఒప్పందాన్ని రద్దు చేసింది)

- అంబరమంత.. అంబేద్కర్!



బీఆర్‌ఎస్ ఒత్తిడితో దిగివచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎట్టకేలకు 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్దకు సందర్శకుల్ని అనుమతించింది. రాజ్యాంగ నిర్మాత జయంతి సందర్భంగా దళిత సంఘాల కార్యకర్తలు, బీఆర్‌ఎస్ నేతలు అక్కడికి చేరుకుని నివాళులు అర్పించారు.

# అంబేద్కర్ అందరివాడు

## బాబాసాహెబ్‌ను కొన్ని వర్గాలకే పరిమితం చేయడం బాధాకరం

- ఆధునిక భారతదేశానికి ఆద్యుడు అంబేద్కర్
- ఆ మహనీయుడి మార్గంలోనే కేసీఆర్ పోరు
- ఆయన స్ఫూర్తితోనే ఎన్నో సంక్షేమ పథకాలు
- కాంగ్రెస్ పాలనలో దగాపడిన సబ్బండ వర్ణాలు
- రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా రేవంత్ పాలన
- ఏడాదిన్నరైనా ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అమలేది?
- తూఫాన్ వేగంతో మళ్లీ అధికారంలోకి వస్తాం
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉద్ఘాటన
- తెలంగాణ భవన్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి

హైదరాబాద్, ఏప్రిల్ 14 (నమస్తే తెలంగాణ): రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ అందరివాడని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు పేర్కొన్నారు. దళితజాతిలో జన్మించాడనే కారణంతో ఆయనను కొందరు కొన్ని వర్గాలకే పరిమితం చేయడం బాధాకరమని అన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత గొప్ప రాజ్యాంగాన్ని రచించి, ఆధునిక భారత నిర్మాణానికి పునాది వేసిన ఆద్యుడు అంబేద్కర్ అని కొనియాడారు. బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ భవన్‌లో అంబేద్కర్ జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కేటీఆర్ మాట్లాడుతూ.. › 2వ పేజీలో



చిన్నరాష్ట్రాల ఏర్పాటుతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మిన అంబేద్కర్.. రాష్ట్రాలు ఏర్పాటయ్యే సందర్భంలో విడిపోతున్న రాష్ట్రాల గొంతు నొక్కవద్దని చెప్పారు. విడిపోయేందుకు పూర్వపు రాష్ట్రం అనుమతి అవసరం లేదని చెప్పి, ఆనాటి రాజ్యాంగ కమిటీ బాధ్యులు వద్దని వారించినా ఆర్టికల్-3ని రాజ్యాంగంలో చేర్చారు. నాడు బాబాసాహెబ్ ముందుచూపుతో తీసుకున్న నిర్ణయం వల్లనే ఈ రోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైంది. - కేటీఆర్



# గ్రూప్-1లో భారీ స్కామ్

- మెయిన్ పరీక్షలు రాసింది 21,093 మంది కాగా 21,103 మంది ఫలితాలు ఎలా ప్రకటిస్తారు?
- 10వేల మంది రాసిన చోట 69 మందికే ర్యాంకులా?
- 654 మందికి ఓకే తరహా మార్కులెలా వచ్చాయి?
- ఉర్దూలో 9 మంది రాస్తే.. ఏడుగురికి ఉద్యోగాలు
- 7,800 తెలుగు అభ్యర్థుల్లో 70 మందికే చాన్స్
- గ్రూప్-1లో చేతులు మారిన కోట్లాది రూపాయలు
- దీనిపై రాష్ట్ర బీజేపీ నేతలెందుకు నోరు మెదపరు?
- గ్రూప్-1పై వెంటనే న్యాయవిచారణ జరిపించాలి
- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి డిమాండ్ › 5

**కొత్త నోటిఫికేషన్ వెనుక భారీ కుట్ర**

సీబీఐ విచారణకు నిరుద్యోగ జేఏసీ డిమాండ్

## అడవులపైకి కాంగ్రెస్ బుల్డోజర్లు! › 13

- చెట్లు నరికి వన్యప్రాణులకు హాని
- హెచ్‌సీయూ వివాదంపై ప్రధాని మోదీ
- హామీల అమలులో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ధ్వజం

## ఆ భూములు మావే! › 13

- కంచ భూముల్లో 50 హెక్టార్లు సర్కారువే
- పర్యావరణ నిబంధనలు ఉల్లంఘించలే
- 20 ఏండ్ల కోర్టు కేసుతో చెట్లు పెరిగాయి
- సుప్రీంకోర్టులో ప్రభుత్వం అఫిడవిట్

## పౌరసత్వం ఈజీ కాదిక! › 7

అమెరికన్‌ని పెండ్లి చేసుకున్నా కష్టమే

# మోదీజీ.. 2029 కష్టమే!




## నిరుద్యోగం, ధరలపై ప్రజల్లో తీవ్రమైన ఆగ్రహావేశాలు

- తమ సమస్యలను పరిష్కరించకపోవడంపై రైతన్న గుర్రు
- 2024లో బీజేపీ సీట్లు తగ్గడానికి ప్రధాన కారణాలివే..
- వచ్చేసారి కూడా పరిస్థితి ఇలాగే ఉంటే అధికారం కష్టమే
- హామీలను నిలబెట్టుకోలేని ప్రధానిగా మోదీదే రికార్డు
- నెటిజన్ల ప్రశ్నలకు చాట్‌బాట్ 'గ్రోక్' ఆసక్తికర జవాబులు



(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, ఏప్రిల్ 14 (నమస్తే తెలంగాణ): దేశంలోనే అతిపెద్ద పార్టీగా చెప్పుకొనే బీజేపీ గ్రాఫ్ క్షేత్రస్థాయిలో అంతకంతకూ పడిపోతున్నదంటూ ఇటీవల కుండబద్దలు కొట్టిన ఏఐ చాట్‌బాట్ 'గ్రోక్' దేశంలో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించడంలో ప్రధాని నరేంద్రమోదీ విఫలమయ్యారని తాజాగా తేల్చి చెప్పింది. మోదీ హయాంలో పెచ్చరిల్లిన నిరుద్యోగం, మండిపోతున్న ధరలపై సామాన్యుల్లో తీవ్రమైన ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయన్న చాట్‌బాట్.. ఈ సమస్యలను పరిష్కరించకుంటే వచ్చే 2029 ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం కష్టమేనని కుండబద్దలు కొట్టింది. ఈ మేరకు నెటిజన్లు అడిగిన పలు ప్రశ్నలకు గ్రోక్ ఆసక్తికరమైన సమాధానాలు ఇచ్చింది.

**ప్రశ్న: దేశంలో నెలకొన్న ప్రధాన సమస్యలు ఏమిటి?**

గ్రోక్: నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి సమస్యలు ప్రస్తుతం దేశంలోని పేద, మధ్య తరగతి ప్రజలను తీవ్రంగా వేధిస్తున్నాయి. రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర కల్పించకపోవడం కూడా ప్రధాన సమస్యగానే ఉన్నది.

**ప్రశ్న: మోదీ హయాంలో నిత్యావసరాల ధరలు ఏ మేరకు పెరిగాయి?**

గ్రోక్: మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అంటే 2014 నుంచి 2025 నాటికి నిత్యావసరాల ధరలు సంవత్సరానికి సగటున 5 నుంచి 10 శాతం మేర పెరిగాయి. ఈ లెక్కన ఒక్కో వస్తువు ధర ఈ పదకొండేండ్లలో 55 శాతం నుంచి 110 శాతం మేర పెరిగినట్టు అర్థం చేసుకోవచ్చు.

**ప్రశ్న: నిరుద్యోగ సమస్యనుతీర్చడంలో, ధరలను కట్టడి చేయడంలో మోదీ ప్రభుత్వం విఫలమైందా?**

గ్రోక్: 2014 తర్వాత దేశంలో నిరుద్యోగ సమస్య పెచ్చరిల్లిపోయింది. ఏడాదికి ఇస్తామన్న 2 కోట్ల ఉద్యోగాల హామీ అటకెక్కింది. ధరలు మండిపోతున్నాయి. ఈ సమస్యలకు పరిష్కారం చూపించడంలో మోదీ › 5వ పేజీలో

# ఏ వ్యవస్థలోనైనా 10% చెడ్డవాళ్లు!

- వివాదాలు ఉండొద్దనే భూభారతి తెచ్చాం
- పైలట్ ప్రాజెక్టుగా 4 మండలాల్లో అమలు
- జూన్ 2 నుంచి రాష్ట్రమంతా అందుబాటులోకి
- ఆధార్ మాదిరిగా ప్రతి భూమికి 'భూధార్'
- అసైన్‌మెంట్ కమిటీలను పునరుద్ధరిస్తాం

**భూభారతి పోర్టల్ ఆవిష్కరణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్, ఏప్రిల్ 14 (నమస్తే తెలంగాణ): భూ వివాదాల్లేని తెలంగాణ తెస్తామని, భూ సమస్యల పరిష్కారానికే భూభారతిని తీసుకొచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. శిల్పకళా వేదికలో సోమవారం ఆయన భూభారతి పోర్టల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రెవెన్యూ వ్యవస్థను, అధికారులను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఏ వ్యవస్థలోనైనా 10 శాతం చెడ్డవాళ్లు ఉంటారని, తాము చట్టాలు చేసినప్పటికీ వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లి.. ప్రజలకు ఉపయోగపడేలా చేయాల్సింది రెవెన్యూ అధికారులేనని రేవంత్ › 13వ పేజీలో

## నోటిఫికేషన్లు సరే.. ఖాళీలేవి?

- ఏటా 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని కాంగ్రెస్ హామీ
- అధికారంలోకి వచ్చాక ఇచ్చిన ఉద్యోగాలు ఆరు వేలే
- టీజీపీఎస్సీ అడిగినా ఖాళీల వివరాలు ఇవ్వని ప్రభుత్వం
- త్వరలో నోటిఫికేషన్లు అని చెప్తున్న మంత్రి ఉత్తమ్
- మరోసారి ఊరించడానికే ప్రకటన: నిరుద్యోగులు › 6

## అమల్లోకి ఎస్సీ వర్గీకరణ చట్టం

- గెజిట్, మార్గదర్శకాలు విడుదల చేసిన ప్రభుత్వం
- విద్యా, ఉద్యోగ రంగాలకు మాత్రమే పరిమితం › 5
- ఎస్సీ అభ్యర్థులు లేకుంటే పోస్టులు క్యారీఫార్వార్డ్
- గ్రూపుల వారీగా రోస్టర్ పాయింట్ల కేటాయింపు

# జానారెడ్డి షాక్.. విస్తరణకు బ్రేక్!

- కాంగ్రెస్‌లో కాక రేపిన జానా లేఖ
- ఫలించని అధిష్ఠానం 4+2 ఫార్ములా
- ముసలం పుడుతుందని సంకేతాలు
- మళ్లీ అటకెక్కిన క్యాబినెట్ విస్తరణ
- గళం విప్పుతున్న ఆశావహ నేతలు

హైదరాబాద్, ఏప్రిల్ 14 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ రేపోమాపో అనుకుంటున్న దశలో మరోసారి వాయిదా పడటంతో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఆందోళన చెందుతున్నారు. ఉడుము మూతికి తేనె పూసి కొండలు ఎక్కించినట్టుగా.. 4+2 ఫార్ములా మంత్రివర్గ విస్తరణతో ఔత్సాహికులను ఊరడిద్దామనుకున్న అధిష్ఠానానికి ఆశాభంగమే ఎదురైంది. సీనియర్ నేత జానారెడ్డి అధిష్ఠానానికి లేఖ కారణంగానే విస్తరణ ప్రక్రియకు బ్రేకులు పడినట్టు భావిస్తున్నారు. ఆ లేఖలో ఏం రాశారో కచ్చితంగా బయటకు రాలేదుగానీ, దాని › 6వ పేజీలో

# కారుణ్య మరణానికి అనుమతించండి

**బిల్లులు చెల్లించకపోతే చావే శరణ్యం**

- కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వానికి కాంట్రాక్టర్ల హెచ్చరిక › 7
- రూ.738 కోట్ల బకాయిలు విడుదల చేయాలని డిమాండ్


